తెలంగాణ తేజ
పబ్లికేషన్స్ : తెలంగాణ
National telugu Daily



సంపుటి : 19 సంచిక : 65 ఆదివారం 24-11-2024 Chief Editor : L. Swamy Rao పేజీలు : 6+ 8 వెల : 2

## 30న మహబూబ్ నగర్‌లో
# రైతు సదస్సు ఏర్పాటు

**అధునాతన సాగు పద్ధతులపై అవగాహన**

**సదస్సులో కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల ఆవిష్కరణలు**

**వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్,నవంబర్23:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈనెల 30న మహబూబ్ నగర్ లో రైతు సదస్సును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు అంతా పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఒక సభలా కాకుండా రైతులకు అవగాహన కల్పించే సదస్సులా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సదస్సులో వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల కొత్త ఆవిష్కరణలను రైతుల ముందు ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ముందులు కొట్టేందుకు డ్రోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సైతం ప్రదర్శించాలని అన్నారు. 30న జరిగే ఈ సభకు అప్పటికప్పుడు వెళ్లి వచ్చేలా కాకుండా మూడు రోజుల పాటూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీ నుండి స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆధార్ నంబర్ తప్పుగా ఉండటం, బ్యాంక్ ఖాతాల్లో పేర్లు తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల కొంతమందికి మాత్రం మాఫీ జరగలేదని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల, అధికారులు పాల్గొన్నారు. మరోవైపు ఈరోజునే ఇరిగేషన్ అధికారులతోనూ సీఎం సమావేశం అయ్యారు. జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిని తరలింపు అంశంపై జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ, జలమండలి అధికారులతో చర్చించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి నీటిన



తరలించడానికి సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రాంతీయ పార్టీలే
# బలమైన పునాదులు

**మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు**

**ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్**



**హైదరాబాద్,నవంబర్23:** దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజలు
# కాంగ్రెస్‌ను నమ్మలేదు

**మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై హరీశ్ రావు**



**హైదరాబాద్,నవంబర్23:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు. రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఫించన్లను సైతం పక్కన పెట్టేశారని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటి అంశాలను మహా ప్రజలు గమనించారని ఆయన తెలిపారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీశ్ రావు అన్నారు. అలాగే జార్ఖండ్ ఎన్నికలపైనా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై బీజేపీ పార్టీ అక్రమ కేసులు పెట్టిందని, ఆయన్ని అరెస్టు చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. అలాగే హేమంత్ సోరెన్ పార్టీని సైతం చీల్చేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని గమనించిన జార్ఖండ్ ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు. బీజేపీ కక్షసాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని అన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు హరీశ్ రావు చెప్పారు.

## రెండు రాష్ట్రాల్లోనూ
# అధికారం యథాతథం

**- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం**

**- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్ - జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు**

**న్యూఢిల్లీ,నవంబర్23:** మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో



ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

## ఆస్పత్రుల్లో ఫైర్
# సేఫ్టీ తప్పనిసరి

**యూపి ఘటనతో అప్రమత్తం అయిన ప్రభుత్వం**

**అధికారులకు స్పష్టమైన ఆదేశాలించిన దామోదర**

**హైదరాబాద్,నవంబర్23:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు.

## ఆగ్నేయ బంగాళాఖాతంలో
## అల్పపీడనం ఏర్పడే అవకాశం

**ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు**

**అమరావతి,నవంబర్23:** దక్షిణ అండమాన్ సమీపంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది. రెండు రోజుల్లో అది వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. నేటి నుంచి ఏపీ, తెలంగాణలోకి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో భారీ వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈ అల్పపీడనం తుఫాన్‌గా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తర్వాత తీవ్ర వాయుగుండంగా బలహీనపడి, 27 నాటికి తమిళనాడు లేదా ఏపీలో తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

విలేకరులు కావలెను...
తెలంగాణ తేజ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాల నుంచి
తెలంగాణ తేజ తెలుగు జాతీయ దినపత్రికకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సీ ఇంచార్జ్‌లు,
మరియు మండల రిపోర్టర్లు కావలెను..
Follow : www.telanganateja.com
సంప్రదించాల్సిన నంబర్ :
90006 88122
voice for the better society

# పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు



**తెలంగాణ తేజ ( ధర్మారం ప్రతినిధి):** ధర్మారం మండల పరిధిలోని రచ్చపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించార ు.సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు వినియోగదారులతో మాట్లాడుతూ గ్రామం లోని విద్యుత్ సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు, ఫ్యూజులు, స్టారర్ బాక్సులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు, మోటర్ లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే విద్యుత్ సిబ్బందికి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు.రైతులు లోవోల్టేజి సమస్య రాకుండా కెపాసిటర్లు బిగించుకోవాలని టిజిఎన్‌పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు అన్నారు. కెపాసిటర్ మోటార్లకు ఉంటె మోటార్ మన్నికగా ఎక్కువ కాలం పనిచేస్తాయని లో వోల్టాజి సమస్యలు కూడా ఉండవని తెలిపారు . వంగిన స్థంబాలు , లూస్ లైన్లు , పాడైన ఐరన్ స్తంబాలు , లో వోల్టాజ్ సమస్యలు ఉన్న సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కి గాని విద్యుత్ సిబ్బందికి గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సమాచారం అందించాలని సూచించారు. ఇప్పటి వరకు రచ్చపల్లి గ్రామం లో 127 స్తంభాలను ఏర్పాటు మరియు లూస్ లైన్లను సరిచేయడం జరిగిందని తెలిపారు. పొలాల చుట్టు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయవద్దని, తద్వారా రైతులు, పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికా కుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకటి మాధవరావు తో పాటు పెద్దపల్లి డివిజనల్ ఇంజనీర్ దాసరి తిరుపతి , డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బి. రవి విజయ్ గోపాల్ సింగ్ADE మహిపాల్ రెడ్డి ఏ ఈ మరియు సెక్షన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.






# రూ.23 కోట్ల కేంద్ర నిధులతో గంభీరావుపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం

- లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- గంభీరావు పేట నుండి మల్లారెడ్డిపేట వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభం
- కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందన్న బండి సంజయ్
- తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు చేస్తున్నారని మండిపాటు
- హామీల అమలులో మొండి చేయి చూపుతున్నారని ధ్వజం



**తెలంగాణ తేజ న్యూస్ ( కరీంనగర్)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో రూ. 23 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అట్లాగే గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో రూ. 8.30 కోట్ల కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని సైతం కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గంభీ రావుపేట లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమ న్నారంటే .గతంలో గంభీ రావుపేట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు రూ. 15 కోట్ల వ్యయంతో రోడ్డును నిర్మించాం. అట్లాగే గంభీరావు పేట నుండి మల్లారెండ్డిపేట వరకు రూ. 8.30 కోట్ల వ్యయంతో నూతనంగా బ్రిడ్జిని నిర్మించాం. ఈరోజు వాటిని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది .గతంలోనూ కేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులిచ్చింది. అయితే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సొమ్ముగా ప్రచారం చేసుకున్నాయి. రాజకీయ వైషమ్యాలతో గత ప్రభుత్వం కుట్రలు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తోవలో నడుస్తోంది. రాజకీయ వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి జరగకుండా చేస్తోంది. కేంద్రంతో వైరం పెట్టుకుంటోంది. పేరు ప్రఖ్యాతుల కోసం మొండి పట్టుకు పోయి షో పొలిటిక్స్ చేస్తోంది. ఇది మంచి పద్దతి కాదు. మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరుతున్నా .తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం ఏ మాత్రం మంచి పద్దతి కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపింది. మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారు. అక్కడ వార్ వన్ సైడ్ అయ్యింది. జార్ఖండ్ లో టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీజేపీ మెజారిటీ సీట్లు సాధించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆమోదం తెలిపారు. ప్రతి ఒక్క పార్టీ రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నా..

# ఎర్రగుంటపల్లె గ్రామంలో ఘోర రోడ్డుప్రమాదం

**తెలంగాణ తేజ (నవంబర్ 23) ధర్మారం ప్రతినిధి**



ధర్మారం మండలం ఎర్రగుంటపల్లె గ్రామంలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదం లో బంజేరుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి స్పాట్ లోనే తీవ్ర గాయాలతో మృతి చెందాడు .స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుండి ధర్మారం వైపు వస్తున్న డీసీఎం వ్యాన్ ని వెనకనుండి ద్విచక్రవాహనం తో వేగంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయం కాగా అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.గ్రామంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో ఎర్రగుంటపల్లి వాసులు బెంబేలెత్తిపోతున్నారు.ఇట్టి విషయాన్ని స్థానిక బి ఆర్ ఎస్ నాయకుడు కొత్త మోహన్ గత వారం రోజుల క్రితం ఊరిలో రోడ్డు ప్రమాదల నివారణ కోసం డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయగలరని స్థానిక శాసన సభ్యులు ,ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశాడు. సానుకూలంగా స్పందించి న విప్ లక్ష్మణ్ కుమార్ అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని ఆదేశించారు. కానీ ఇంత లోనే మరో ప్రమాదం జరిగి వ్యక్తి మృతి చెందడం తో అధికారులు త్వరిత గతిన డివైడర్ పనులు ప్రారంభించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కు చెంపపెట్టు

## సీనియర్ నాయకులు దండి రవీందర్



**తెలంగాణ తేజ న్యూస్ ( కరీంనగర్)** గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకుని ఇబ్బందులకు గురిచేసి, ప్రస్తుతం పార్టీ మారిన ఎమ్మెల్యేలను బర్త రఫ్ చేయాలనడం బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టని లికాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దండి రవీందర్ అన్నారులి. శనివారం ఆయన ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో చేయని అభివద్ధిని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరగడం సంతోషకర మన్నారు. అప్పుల్లోకి తెచ్చిన రాష్ట్ర పాలనను గాడిలో పెట్టేందుకు సీఎం రేవం త్రెడ్డి ఎన్నోపాట్లు పడుతున్నారని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజా పాల నతో ముందుకు సాగుతున్న బడుగు బలహీనర్గాల పార్టీ, ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.

# పరిశ్రమల పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతుల కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఎన్టిపిసి సింగరేణి ఆర్ఎఫ్‌సిఎల్ కేశోరాం సిమెంట్**

**ప్రతినిధులతో కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**తెలంగాణ తేజ (నవంబర్ - 23పెద్దపల్లి జిల్లా ప్రతినిధి )** పరిశ్రమల పరిధిలో గల గ్రామాలు, మున్సిపల్ ఏరియాలలో కనీస వసతుల కల్పన బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ పరిధిలో ఎన్టిపిసి, సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్, కేశోరాం సిమెంట్ ప్రతినిధులతో కన్వర్జేన్స్ సమావేశం స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఎన్టిపిసి, సింగరేణి, కేశోరం సిమెంట్, ఆర్ ఎఫ్ సి ఎల్ పరిశ్రమల పరిధిలో ఉన్న గ్రామాలలో పారిశుధ్యం, త్రాగు నీటి సరఫరా, స్ట్రీట్ లైట్స్ మొదలగు అంశాల బాధ్యతను సదరు పరిశ్రమలు చేపట్టాల్సి ఉంటుందని కలెక్టర్ ఆదేశించారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలో త్రాగు నీటి సరఫరా పనులకు ప్రతిపాదనలు తయారు చేసే సమర్పించాలని కలెక్టర్ ఈ ఈ మిషన్ భగీరథ గ్రిడ్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు



**తెలంగాణ తేజ (నవంబర్ - 23పెద్దపల్లి జిల్లా ప్రతినిధి** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో 805/3 సర్వే నెంబర్ లో గల 4 ఎకరాల 20 గుంటల భూమిని రెవెన్యూ అధి కారులు శనివారం స్వాధీనం చేసు కున్నారు. ఇట్టి భూమిని కంజు కుమారస్వామి అక్రమంగా ఆక్రమించుకుని పట్టా చేసుకున్నాడనీ ఈ విషయమై తాజా మాజీ సర్పంచ్ దాసరి లావణ్య భర్త రమేష్ ఇటీవల ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తాహసిల్దార్ వకీల్ రెవెన్యూ సిబ్బందితో కలిసి భూమిని పరిశీలించి రికార్డుల ఆధారాలతో సర్వే చేపట్టారు. వారి పరిశీలనలో ప్రభుత్వ భూమి అని తేలినది. కుమారస్వామి పై ఉన్న పట్టాను రద్దు చేసి భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీమ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ ప్రజలు నమ్మలేదు

## బిఆర్ఎస్ నేత వర్నే మోహన్ రావు



**తెలంగాణ తేజ సైదాపూర్ నవంబర్ 23** సైదాపూర్ మండలం ఆరేపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు వర్ని మోహన్ రావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ మోసాలనుమహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారు. తెలంగాణలో మహిళలకు ? 2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహా రాష్ట్రలో ?3,000 ఇస్తామనడం, రైతు భరోసా ఎగ్గొట్టడం, ఆసరా ధోఖ, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటివి మహారాష్ట్ర లో తీవ్ర ప్రభావం చూపెట్టాయి. తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర లోని ముంబయి, షోలాపూర్ , పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్ర లో ప్రచారం అయ్యాయి అనేది సుస్పష్టం.బీజేపీ పార్టీ.. హేమంత్ సోరేన్ పై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీ చీల్చే ప్రయత్నాలను జార?ండ్ ప్రజలు తిప్పి కొట్టారుబీజేపీ కక్ష సాధింపు విధానాలని ప్రజలు హర్శించడం లేదని తేలిపోయింది.విజయం సాధించిన హేమంత్ సోరేన్ కు శుభాకాంక్షలు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు వోడ్నాల యగ్నేష్

తెలంగాణ తేజ( గంగాధర )



గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలోని పోచమ్మ (శీతల దేవి) ఆలయ నిర్మాణానికి చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు వోడ్నాల యజ్ఞేశ్ గారు 20వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోతే నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ ముద్దం నగేష్, విజయేందర్, దోమకొండ మహేష్,కిషన్, పిట్టల మల్లేశం, ఓడ్నాల వంశీ, కముట శ్రీనివాస్, ఆముదాల రోహిత్ రెడ్డి, గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు నాయకులు

**సైదాపూర్ గర్రెపల్లి మార్గమధ్యంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన**



**సైదాపూర్ నవంబర్ 23 ( తెలంగాణ తేజ న్యూస్ )**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని గర్రెపల్లి గ్రామానికి సైదాపూర్ నుండి గేర్రపల్లి గ్రామ మూల మలుపు వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో పాటు వివిధ పార్టీ నాయకులు పనులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డిఇ ప్రకాష్ రావు, ఏఈ మజీద్ హుస్సేన్, వెన్నంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ కౌడగాని మోహన్ రావు, కౌడగాని కిషన్ రావు, రాజేశ్వరరావు, మల్లేష్ తిరుపతి, వినోద్, కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు

## సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దొంత సుధాకర్ శాలువతో ఘన సన్మానం

**బిజెపి మండల సీనియర్ నాయకులు**

**తెలంగాణ తేజ న్యూస్ సైదాపూర్ నవంబర్ 23**



వెన్కెపల్లి సైదాపూర్ మొట్టమొదటి వ్యవసాయ మార్కెట్ కమిటీ వే.సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా వే.సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్ గారు నియమితులయ్యారు. సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులను జారీ వే. సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా దొంత సుధాకర్, నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జారి అయిన నియామక పత్రాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి, రవాణా శాఖబీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు,శ్రీ పొన్నం ప్రభాకర్ గారు బుదవారం దొంత సుధాకర్ గారిని ఇతర పాలకవర్గ సభ్యుల కమిటీని నియమించి నందున సైదాపూర్ మండలంలో అభిమానులు స్వీట్లు పంపిణీ చేసి,శాలువులతో పూల గుచ్చాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జల్ల మల్లేశం కునమల్ల మొండయ్య ఉన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు



**తెలంగాణ తేజ( సైదాపూర్ నవంబర్ 23)**
:ఇటీవల ప్రకటించిన హుస్నాబాద్ నియోజకవర్గం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తోపాటు నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..

# భగవాన్ శ్రీశ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు



**కోరుట్ల నవంబర్ 23 ( తెలంగాణ తేజ)**
కోరుట్ల పట్టణంలోని శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ కల్లూరు రోడ్డు రైల్వే ట్రాక్ సమీపం లో శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీశ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు , జువ్వాడి కృష్ణారావు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని హారతి ఇచ్చారు. సత్య సాయి మందిర భూదాత శ్రీ వేముల మాణిక్యం శ్రీమతి లక్ష్మీబాయి ని ఘనంగా సత్కరించారు. పూజా మందిర హాల్ దాత చింత రూపాలత – అశోక్ ను అభినందించారు. ఈ మందిర హాల్ ను ముఖ్యఅతిథి అయిన జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ మహా అన్నదానంలో సుమారు 3 వందల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకులు శ్రీ భగవాన్ సత్య సాయి సేవా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వేముల మాణిక్యం, జీవిత ట్రస్టీస్ శ్రీ గుండేటి ఆనంద్, ఉప్పులకు సత్యనారాయణ, గోనే సదానందం నేత అడ్వకేట్, కడకుంట్ల సదాశివరాజ్ అడ్వకేట్, చింతా రూపలతో, చింత అశోక్, పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ చిద్రాల అశోక్, సత్యసాయి సమితి సభ్యులు భక్త బృందం పాల్గొన్నారు.

# వీధి దీపాలు వెలగక కరీంనగర్ నగరం అంధకారం

**పట్టించుకోని మున్సిపల్ మేయర్, కమిషనర్ - సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**తెలంగాణ తేజ న్యూస్ ( కరీంనగర్ సిటీ)**
గత రెండు నెలలకు పైగా వీధి దీపాలు వెలగక హనుమాన్ నగర్ బైపాస్ రోడ్డు అంధకారంలోకి వెళ్లిందని మరమ్మత్తులు చేపట్టడంలో మేయర్, కమిషనర్,మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం చెందా రని పైడిపల్లి రాజు విమర్శించారు. ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న స్వశక్తి కాలేజ్ నుండి కోతి రాంపూర్ వెళ్లే బైపాస్ రోడ్ లో హనుమాన్ నగర్ వసంత వాలి స్కూల్ చౌరస్తాదగ్గర నుండి మెయిన్ రోడ్డు వరకు గత రెండు నెలలకు పైగా వీధి దీపాలు వెలగడం లేదని వీధి దీపాలు వెలగని కారణంగా చీకటి ఉండడంతో ప్రతిరోజు ఏదో ఒక దగ్గర యాక్సిడెంట్ జరుగుతుందని దీంతో పాదాచారులు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాయం కాలం అయితే చిమ్మ చీకటి వేస్తుందని చీకట్లో రోడ్డుపై కాలనీవాసులు, వాహనదారులు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. గత ఆరు నెలల క్రితం వరకు వీధి దీపాలు రాకుంటే 24 గంటల్లో మరమ్మత్తులు



చేసిన అధికారులు ఇప్పుడు ఎందుకు చేపించడం లేదని మొద్దు నిద్ర వీడి మరమ్మతులు చేయించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరంక్రితం వీధి దీపాలనిర్వహణ, మరమ్మత్తులు ప్రైవేట్ సంస్థ( ఈఈఎస్ఎల్ ) కు అధికారులు అప్పగించారని కొన్ని నెలలుగా అరకొర సామాగ్రి పంపిణీ చేసిన సంస్థ ప్రస్తుతం అది కూడా చేయడం లేదని ఇదేంటని అడిగితే మాకు మున్సిపల్ నుండి రావాల్సిన బకాయి పడ్డ బిల్లులు చెల్లించడం లేదని సంస్థ చేతులెత్తేయడం దుర్మార్గం అని రెండేళ్ల వరకు నిర్వహణ చూసుకోవలసిన సంస్థ మరమ్మత్తులు చేయడం లేదని అన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని ఆ యొక్క సంస్థ యజమాన్యంతో మాట్లాడి నగరంలో వీధి దీపాలు సరిగా వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని పైడిపల్లి రాజు ప్రభుత్వాన్ని కోరారు.

# ఓటరు నమోదుకు గడువు పెంపు

**- నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు అవకాశం**

**- ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**తెలంగాణ తేజ న్యూస్( కరీంనగర్)**



ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలోని ఓటు నమోదు చేసుకొని మరియువివిధకారణాలతో రస్కరణ కు గురైన పట్టభద్రులకు ఎన్నికల కమీషన్ మరో అవకాశం కల్పిం చిందని. .ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. కరీంనగర్ పట్టణంలో లో పలువురు పట్టభద్రులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. అనంతరం అయ్యప్ప దీక్ష పరులకు అన్నదానం (బీక్ష కార్యక్రమం )లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి పట్టభద్రుడు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిమిస్డ్ కాల్ క్యాంపియన్‌లి అవకాశాన్ని ఉపయోగించుకొని ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.. తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదుకు ఒక కలర్ ఫోటో తో పాటు , ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు..గడువు పొడిగించిన రాష్ట్ర ఎన్నికల కమీషన్ కు ధన్యవాదములు తెలుపారు. .రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రంథాల యాలల్లో ప్రభుత్వం తరుపున ఉచితంగా మధ్యాహ్నం భోజనం తో పాటు,, మహిళలకు, పురుషలకు వేర్వేరు రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా తన మేనిఫెస్టో లో పెట్టు కున్నట్లు వెల్లడించారు..లిఓటు నమోదు చేసుకొని వారి కోసం నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం కల్పించిందనిలి . ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొని రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. .తెలంగాణ విద్యారంగంలో అల్ఫోర్స్ సంస్థలను స్థాపించి .. క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,,భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది. .తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను దక్కించుకున్నామని స్పష్టం చేసారు... గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంట్ చేతికి అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరకపోయారని వారి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని నరేందర్ రెడ్డి ప్రకటించారు. డిగ్రీ, పీజీ కాలేజీల నిర్వాహకుల పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు వీలైనంత త్వరగా మంజూరు చేసేందుకు తనవంతు బాధ్యతగా తీసుకుంటానన్నారు. బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని వెల్లడించారు. . నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దలసభలోచట్టాలరూపకల్పనలో ముందుం టానని...నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు..నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.తెలంగాణా లో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చేలా చొర వ చూపుతామని, వివిధ రంగాల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల సమస్యలను సిఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసు కెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి కాలంలోనియామక నా మైన ఉద్యోగులు కోరుకుంటున్న OPS పథకానికి కార్యాచరణ రూపొందించేలాకృషి చేస్తానని తెలిపారు..ద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేయాలనే ధృడసంకల్పంతో ఎ మ్మె ల్సీగా పోటీ చేస్తున్నట్లు, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ను ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.



# జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు శశివర్ధన్ ఎంపిక

**రామడుగు (తెలంగాణ తేజ న్యూస్)**
సిద్దిపేట జిల్లాలో ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో రామడుగు మండలం గోపాలరావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల కు చెందిన 8వ తరగతి చదువుతున్న ఈ శశివర్ధన్ అండర్ 14 విభాగంలో మంచి ప్రతిభను కనబరిచి ఈనెల 25, 26 27నచత్తీస్గడ్ రాష్ట్రంలో నిర్వహించబోయే జాతీయస్థాయి లో జరగబోయే పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి విద్యార్థిని అభినందిస్తూ విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతోపాటుగా క్రీడలలో కూడా మంచి నైపుణ్యాలతో ముందడుగు వేయాలని శారీరకంగా మనసికంగా దృఢంగా ఉండాలని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ తేజ

Follow : www.telanganateja.com

ఆదివారం
24-11-2024

# ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా ఫైర్ స్టేషన్‌ను సందర్శించిన శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు



**కోరుట్ల నవంబర్ 23 (తెలంగాణ తేజ)**

కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థిని విద్యార్థులు శనివారం ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా మెట్టుపల్లి పట్టణంలోని ఫైర్ స్టేషన్ ని సందర్శించారు. విద్యార్థులు మొదటగా ఫైర్ స్టేషన్ యొక్క అధికార యంత్రాంగాన్ని కలిసి ఫైర్ ఇంజన్ వాహనం యొక్క ప్రత్యేకతన వారి విధులను అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మంటలను ఆర్పడానికి ఉపయోగించే పరికరాలను ఎలా వాడాలి ధైర్యంతో ఎలా పోరాడాలి అనే విషయాల పైన విద్యార్థులకు వివరించారు. అలాగే ముఖ్యంగా వ్యవసాయ భూములు కానీ మామిడి తోటలలో గాని అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గృహాలలో జరిగే షార్ట్ సర్క్యూట్ జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టే తక్షణ చర్యలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అన్నిటిని సందర్శించిన తర్వాత వారికి వచ్చిన సందేహాలను అన్నింటికీ ఫైర్ సేఫ్టీ అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఫైర్ స్టేషన్ ను సందర్శించడం వలన శనివారం మాకు ఎన్నో కొత్త విషయాలు తెలిశాయని అని, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మనము ఏ విధంగా వెంటనే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండడానికి ఫైర్ సేఫ్టీ అధికారుల సలహాలు అత్యవసర పరిస్థితులలో ఫైర్ ఎక్స్టింగిషర్ ను ఏవిధంగా వాడాలి వాటిని ఎలా వినియోగించాలి ప్రాక్టికల్ గా చూపించడం నిజంగా ఒక గొప్ప అనుభూతి అని విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం జగన్ మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ పాల్గొన్నారు.

# అయోధ్యరథంకు ఘనంగా స్వాగతం

## నామాపూర్‌కు చేరుకున్నరామునిపాదుకలు



**పెగడపల్లి / రామడుగు( తెలంగాణ తేజ న్యూస్ )**

అయోధ్య శ్రీరాముని పాదుకలు గ్రామ గ్రామాన రథం ద్వారాచేరుకుంటున్నాయి.. శనివారం పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి అయోధ్య శ్రీరాముని పాదుకల రథం చేరుకుంది. అయోధ్యం థముకు నామాపూర్ గ్రామస్తులు మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పురవీధుల ద్వారా భక్తులు గ్రామస్తులు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ శ్రీరామ జయరామ జయజయరామ అంటూ భజనలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి రథంను ఘనంగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ మండల ఇన్చార్జి మల్లేశం గ్రామ ఇన్చార్జి సంకిటి మల్లారెడ్డి సభ్యులు మల్లేశం గ్రామస్తులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# గుగ్గిళ్ల గ్రామంలో హై కోర్ట్ జస్టిస్ నచ్చరాజు వెంకట శ్రావణ్ కుమార్ వివాహ విందు వేడుక





**తెలంగాణ తేజ, బెజ్జంకి నవంబర్ 23**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన హైకోర్టు జస్టిస్ నచ్చరాజు వెంకట శ్రవణ్ కుమార్ ప్రథమ కుమార్తె మదురిమ,ప్రభాకర్ నరసింహల వివాహం ఇటీవల కాలంలో గత నెల 27న జరిగిన శుభ సందర్భంగా శనివారం వారి స్వగ్రామంలో గుగ్గిళ్ల గ్రామ నివాసంలో వివాహ విందు ఏర్పాటు చేయడం జరిగింది. గుగ్గిళ్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా హైకోర్టు జస్టిస్ నచ్చరాజు వెంకట శ్రావణ్ కి పోలీసులు పరేడ్ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నచ్చరాజు శ్రవణ్ కుమార్ కుమార్తె గుగ్గిళ్ళ గ్రామంలోని గ్రామ దేవత అయినటువంటి పోచమ్మ ఆలయం వద్దకు చేరుకున్న నూతన వధూవరులు కూతురు మధురిమ, అల్లుడు ప్రభాకర్ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. పంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ యొక్క వివాహ విందు కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ వివాహ విందు కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి,జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి,రెవెన్యూ డివిజనల్ అధికారి రామూర్తి, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న స్నేహితురాలి కుటుంబాన్ని ఆదుకున్న తోటి స్నేహితులు

**ఓదెల తెలంగాణ తేజ న్యూస్ నవంబర్ 23**





పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం జిల్లా పరిషత్ : ఉన్నత పాఠశాల 2004 2005 పదవ తరగతి విద్యార్థులు వాళ్ల తోటి విద్యార్తురాలైన సౌజన్య కు ఆర్థిక ఇబ్బందులు ఉండడం వల్ల ఆమె తోటి విద్యార్థులు ఎంతో మంచి మనసుతో 2004 -05 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అందరూ కలిసి 50 వేల రూపాయలను ఆమె కుమార్తె పెరుమీద పోస్టు ఆఫీసు నందు ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ బాండ్ ను విద్యార్థులు అయిన సౌజన్యకు అందజేశారు. సౌజన్య మా కుమార్తెకు ఇంతటి ఆర్థిక సహాయం చేసిన మా తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలపడం జరుగుతుంది.

# జెడ్పి పాఠశాలలో ఫారెస్ట్ అధికారులపంచనామా



**రామడుగు ( తెలంగాణ తేజ న్యూస్)**

రామడుగు మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా ఫారెస్ట్ అధికారి షౌకత్ పంచనామా నిర్వహించారు.. గత కొద్ది నెలల క్రితం జెడ్పి పాఠశాలకు చెందిన పురాతన భవనాన్ని అధికారులు తొలగించారు.. ఇందులో ఉన్న టేకు కర్రను మళ్లీ పాఠశాల అభివృద్ధి కోసం ఉపయోగించేందుకు ఫారెస్ట్ అధికారులు పంచనామ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఆర్ఓ బాపురాజ్ ఎంఈఓ వేణు కుమార్ ప్రధానోపాధ్యాయులు పద్మజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బోర్నపల్లిలో యోగా శిక్షణా తరగతులు ప్రారంభం



**తేజ న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 23**

హుజూరాబాద్: హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి ఆయుర్వేద డిస్పెన్సరీలో యోగా శిక్షణ తరగతులు శనివారం ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సరోజ ఆధ్వర్యంలో ప్రారంభించారు. యోగ శిక్షణ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు శిక్షణ ఇస్తున్న ట్లు యోగ శిక్షకురాలు మౌనిక తెలిపారు. పి హెచ్ సి పరిధిలోని ఏఎన్ఎంలు ఆశ వర్కర్లకు యోగపై అవగాహన కల్పించారు. కావున ప్రజలుఉచిత శిక్షణను వినియోగించుకోవాల్సిందిగా యోగ శిక్షకురాలు మౌనిక తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎఫ్ ఎన్ ఓ, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు



# తిప్పన్నపేటలో మాలల సింహ గర్జన గోడ పత్రిక ఆవిష్కరణ



**తెలంగాణ తేజ,జగిత్యాల రూరల్, నవంబర్ 23 :**

ఛలో మాల.. ఛలో హైద్రాబాద్ మాలల సింహ గర్జన పోస్టర్ ను జగిత్యాల మండలం తిప్పన్న పేట మాల సంఘానాయకులు స్థానిక అంభేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, మాల సంఘ నాయకులు లక్ష్మి నర్సయ్య, వెంకటేష్, గంగన్న, నారాయణ, తిరుపతి, చందు, రాజన్న,రమేష్,దేవన్న, గంగన్న, చింతకుంట గంగాధర్, రాజేష్, రమేష్,గంగరాజం, తిప్పన్న పేట మాల సంఘ నాయకులు, పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సోదరుని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు

**పెద్ద శంకరంపేట్, నవంబర్ 23, తెలంగాణ తేజ న్యూస్.**



పెద్ద శంకరంపేట్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల లీగల్ సెల్ అధ్యక్షుడు బి రాజేష్ కుమార్ అడ్వకేట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సోదరుడైన కొండల్ రెడ్డి ని మంచి రేవులోని వారి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసిన పెద్ద శంకరంపేట మండల్ లీగల్ సెల్ అధ్యక్షుడు రాజేష్ కుమార్.

# నూతన దిశ కమిటీ చైర్మన్ (ఎంపీ )సురేష్ కుమార్ షెట్కార్ అధ్యక్షాతన జరిగిన తొలి సమావేశం



నారాయణఖేడ్ **23-11-24 తెలంగాణ తేజ న్యూస్ :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ కార్యాలయం లో జరిగిన నూతన దిశ కమిటీ సమావేశం లో దిశ కమిటీ చైర్మన్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చే నిధులు సక్రమంగా ఉపయోగించుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. ఈ సమావేశం దిశ కమిటీ సభ్యులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటే పల్లి వెంకటరమణ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ గారు ,ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు కలరు

# నేడు హుజురాబాద్‌కు హరీష్ రావు రాక

**తేజ న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 23:**

23 వ వార్డు కౌన్సిలర్ మొలుగు సృజన- పూర్ణచందర్ ల కుమార్తె ఫల పుష్పాక్షిత నూతన వస్త్రానంక కార్యక్రమం సందర్భంగా ఆదివారం హుజరాబాద్ లోని మధువని గార్డెన్ కి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరుకానున్నారు. వీరితోపాటు పాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నాయకులు కూడా ఈ కార్యక్ర మానికి విచ్చేస్తున్నారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్

**మందమర్రి నవంబర్ 23 (తెలంగాణ తేజ న్యూస్)**



పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ నుండి 18.27 కోట్లను నవంబర్ 27న చెల్లిస్తున్నట్లు శనివారం ప్రకటన ద్వారా సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సిఎండి బలరాం నాయక్ వెల్లడించారు. సింగరేణిలో 1 ఏప్రిల్ 2024 నుండి 24 అక్టోబర్ 2024 మధ్యలో పదవి విరమణ పొందిన కార్మికుల బ్యాంకు ఖాతాల్లోకి దీపావళి బోనస్ సొమ్మును విడుదల చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రిటైర్డ్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 93 750 రూపాయలు పొందుతారన్నారు.

## రూ17.14 కోట్లతో మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఎమ్మెల్యే కవ్వంపల్లి

(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ)23 నవంబర్



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీ) కింద 17.14 కోట్ల రూపాయల అంచనాలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్ లకు ప్రతిపాదనలు అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు మానకొండూర్ మండలానికి 3.02 కోట్ల రూపాయలు,శంకరపట్నం మండలానికి 3 కోట్లు తిమ్మాపూర్ మండలానికి మూడు కోట్లు గన్నేరువరం మండలానికి 2.21 కోట్లు బెజ్జంకి మండలానికి 2.87 కోట్లు ఇల్లంతకుంట మండలానికి 3.04 కోట్ల రూపాయల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే వివరించారు పాలనాపరమైన అనుమతులు మంజూరు కాగానే ఆయా మండలాల్లో పనులను వచ్చే వారంలో చేపడతామని పేర్కొన్నారు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ ల లో పంచాయతీ భవనాలు అంగన్ వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు ప్రహరీ గోడల నిర్మాణం చేపడతామన్నారు అంతేకాకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం గ్రామాల్లో అంతర్గతంగా సీసీ రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు

## నూతన దిశ కమిటీ చైర్మన్ (ఎంపీ )సురేష్ కుమార్ షెట్కార్ అధ్యక్షాతన జరిగిన తోలి సమావేశం



నారాయణఖేడ్23-11-24 తెలంగాణ తేజ న్యూస్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ కార్యాలయం లో జరిగిన నూతన దిశ కమిటీ సమావేశం లో దిశ కమిటీ చైర్మన్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రం నుండి వచ్చే నిధులు సక్రమంగా ఉపయోగించుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. ఈ సమావేశం దిశ కమిటీ సభ్యులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటే పల్లి వెంకటరమణ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ గారు ,ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు కలర్ణ

## అయోధ్య నుండి వచ్చిన బాలరాముని పాదుకలు రథనికి ఘనంగా స్వాగతం పలికిన మహిళలు

పెగడపెల్లి నవంబర్ 23(తెలంగాణ తేజ న్యూస్)



పెగడపెల్లి మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య నుండి వచ్చిన రాముని పాదుకలు రథనికి ఘనంగా మంగళహారతులతో తమ తమ గ్రామాల్లో మహిళలు స్వాగతం పలికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు

# శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది

### పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్, అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి





**పెద్ద శంకరంపేట్, నవంబర్ 23, తెలంగాణ తేజ న్యూస్**

సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,పెద్ద శంకరంపేట్.. శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శంకరంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, సి ఐ రేణుక రెడ్డి ,పెద్ద శంకరంపేట కాలేజీ ప్రిన్సిపాల్ శోభారాణి,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

# నేతకాని సమస్యలకు అండగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

### స్థానిక నాయకులతో నేరుగా సీఎంతో సమావేశం



**మందమర్రి నవంబర్ 23 (తెలంగాణ తేజ న్యూస్)**

నేతకాని కుల బాంధవుల సమస్యల పరిష్కారానికి చెన్నూరు ఎమ్మెల్యే సహకారం అనిర్వచనీయమని గౌరవ అధ్యక్షుడు దుర్గం నరేష్ తెలంగాణ మాజీ అధ్యక్షుడు దుర్గం గోపాలు పేర్కొన్నారు. మందమర్రి ప్రెస్ క్లబ్ లో శనివారం నేతకాని సేవా సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశానికి వారు ముఖ్య అతి థులుగా హాజరై మాట్లా డుతూ, నేతకాని కార్మికుల చిరకాల స్వప్నమైన తెలంగాణ రాజధానిలో నేతకాని ఆత్మగౌరవ భవనం, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యుడు వెంకటస్వామికి విన్నవించిన వెంటనే, స్థానిక నేతకాని సేవా సంఘం నాయ కులను నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో స్వయంగా సమావేశంలో కల్పించి నేతకాని వర్గానికి పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చేలా కృషిచేసిన చెన్నూరు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. మారుమూల గ్రామాలలో నివాసం ఉంటూ కూలి పని వ్యవసాయం మీద ఆధారపడుతూ ఎస్టీలతో సమానంగా జీవిస్తున్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తగిన సంక్షేమ ఫలాలు అభివృద్ధి పనులు జరుగుతాయని, పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన ప్రభుత్వంలో చెన్నూరు ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నాడని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నేతకాని సేవా సంఘం కార్యదర్శులు దుర్గం ప్రభాకర్, సోదారి తిరుపతి నాయకులు ఏసికూరి అంకయ్య, దుర్గం శేఖర్, సెగ్గం రాజ మొగిలి, కామెర లింగరాజు, దుర్గం రాజయ్య, దుర్గం నిఖిల్, సెగ్యం పోచం, క్రాంతి, అరుణ్ కుమార్ అఖిల్, ప్రసాద్, అంజి, రాము పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ఎన్డీయే అఖండ విజయంపై సంబురాలు

**తొర్రూర్ ( తేజ న్యూస్ ):**

మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ, ఎన్డీయే అఖండ విజయం సాధించిన సందర్భంగా తొర్రూరు పట్టణంలోనీ స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు బీజేపీ, ఎన్డీయే కూటమి కి పెద్ద ఎత్తున మద్దతు పలికి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు కు అవకాశం కల్పించి ఆశీర్వదించారని వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మహాయుతి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, రాహుల్ ఉచిత హామీలను,దొంగ గ్యారెంటీ లను, కుట్రలను కుతంత్రాలను మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి కర్రు కాల్చి వాత పెట్టారు అని తెలిపారు.రెండు రాష్ట్రాల్లో కలిపి కనీసం యాభై సీట్లు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవలేదంటే కాంగ్రెస్ పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు.ఉప ఎన్నికల్లో కూడా బీజేపీ ఘన విజయం సాధించడం అభినందనీయం అని తెలిపారు.భారత ధేశ ఆర్థిక రాజధానిగా ప్రఖ్యాతి గాంచిన ముంబై గడ్డ పై కాషాయ జెండా ఎగురవేయడం శుభపరిణామం అని, ప్రధాని నరేంద్ర మోడీ గారి సుపరిపాలన పట్ల ప్రజల్లో రోజురోజుకు విశ్వాసం పెరుగుతున్నదని తెలిపారు.రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా కాషాయ జెండా



ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు సౌడ రమేష్,రచ్చ కుమార్, ,గట్టు రాంబాబు,పైండ్ల రాజేష్,గడల శేఖర్, నవీన్ రెడ్డి,రాజ కుమార్,గట్ల భరత్,గుండా సురేష్, ఛలపతి రాజ్, జలగం రవి,నూకల నవీన్, శీలం శ్రీనాథ్ ,కుమ్మరికుంట్ల శివ, రవితేజ, నిమ్మల సంపత్, నరసింహా చారి, తిరుపతి, కడెం యాకయ్య, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

### అక్రమ సంపాదన కోసమే మిషన్ భగీరథ పైప్ లైన్ పూడ్చివేత - తాజా మాజీ ప్రజా ప్రతినిధుల నిర్వాకంతో ప్రజల ఇబ్బందులు



**మందమర్రి నవంబర్ 23 (తెలంగాణ తేజ న్యూస్)**

ప్రస్తుత తాజా, మాజీ ప్రతినిధుల అక్రమ సంపాదన కోసం కాలువలో నిర్మాణం చేపట్టిన మిషన్ భగీరథ పైపులైను కాంక్రీట్ తో పూడ్చి వేయడంతో రెండవ వైపు నీరు చేరి మురుగుకుంటగా మారి స్థానిక ప్రజలు విష జ్వరాలు వింత వ్యాధులతో ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారని జిల్లా కార్యదర్శి సంకె రవి జిల్లా కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా కాజీపేట మండలంలోని మామిడిగూడెంలో సిపిఎం పర్యటనలో భాగంగా ప్రజల అనారోగ్యం దుస్థితిని గుర్తించి శనివారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు తమ అక్రమ సంపాదన కోసం గ్రామంలో ఒకవైపు కాలువలో మిషన్ భగీరథ పైపులైను వేసి కాంక్రీట్ తో పూడ్చివేశారు. రెండో వైపు ఉన్న కాలువలోని నీరు వెళ్లేందుకు దారి లేక మురికి నీరుగా మారి రోడ్డుపైనే ప్రవహిస్తూ ఉండడంతో కాలనీలోని ప్రజలు చిన్న పిల్లలు విష జ్వరాలు, వింత రోగాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. లేని పక్షంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించడానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షుడు చందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమంగా భూమిని ఆక్రమించిన ఘటనలో నలుగురుపై కేసు నమోదు

## ముగ్గురు అరెస్ట్ కాగా ఒకరు పరారీలో ఉన్నారు



**కరీంనగర్ క్రైమ్ తేజ :**
కరీంనగర్ ఫతేపురకు చెందిన షేక్ అబూబకర్ 1992 సంవత్సరంలో రేకుర్తి శివారులోని సర్వే నంబర్ 79/2 లో గల 8.12 ఎకరాల భూమిని సాలెహ్ బి నుండి కొనుగోలు చేసానని, అట్టి భూమి ని 1996 లో వెంచర్ గా మార్చి పలువురికి విక్రయించానని బాధితుడు తెలిపాడు. అయితే అందులో గల ప్లాట్ నెంబర్ 311 గా గల 200 గజాల స్థలాన్ని 1996 లో గొర్ల లక్ష్మి కి , ఆమె ఆ స్థలాన్ని 2010 లో మేడి శెట్టి లచ్చయ్య కు , మేడిశెట్టి లచ్చయ్య అతని అవసరాల నిమిత్తం 2011 లో గుర్రం బాలనరేంధేర్ కు విక్రయించాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపాడు. ఇదిలా ఉండగా ఇట్టి ప్లాట్ నెంబర్ 311 పక్కనే గల 312, 313 ప్లాట్లు గా గల 400 గజాల స్థలం యజమాని అయిన షేక్ అబూబకర్ ఎవరికీ విక్రయించకుండా తన పేరునే వుంచుకున్నాడని తెలిపాడు. ఇట్టి 400 గజాల స్థలాన్ని కాజేయాలనే దురుద్దేశంతో తన స్థలానికి పక్క ప్లాట్ యజమాని గా వున్న గుర్రం బాలనరేందర్ (37) , గుర్రం రాజయ్య , ఉప్పు శ్రీనివాస్ , చీటీ ఉపేందర్ రావు లు పథకం ప్రకారం రేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి తప్పుడు ఇంటి నెంబర్ సృష్టించి దాని ద్వారా 2022 లో గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి గిఫ్ట్ డీడ్ ద్వారా రెజిస్ట్రేషన్ చేయించుకున్నారని , తర్వాత సప్లిమెంట్ డీడ్ ద్వారా 312, 313 ప్లాట్లను రిజిస్టర్ ఆఫీస్ నందు నమోదు చేపించి 312 ప్లాట్ ను చీటీ ఉపేందర్ రావు పేరున , 313 ప్లాట్ ను ఉప్పు శ్రీనివాస్ పేరున మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి భూమి కొరకు వస్తే చంపే స్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అసలు యజమాని అయిన షేక్ అబూబకర్ కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణలో బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు నిజమేనని తేలినందున నలుగురు నిందితులపై కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 420, 467, 468, 471, 120 బి , 506 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.

**నిందితుల వివరాలు:**

కరీంనగర్ విద్యానగర్ , వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ కి చెందిన (ఏ 1) గుర్రం బాలనరేందర్ (37),. కరీంనగర్ విద్యానగర్ కి చెందిన (ఏ 3) ఉప్పు శ్రీనివాస్ (47) కరీంనగర్ మెహర్ నగర్ కి చెందిన (ఏ 4) చీటీ ఉపేందర్ రావు (38) లు అరెస్ట్ కాబడి రిమాండ్ కాగా (ఏ 2) గుర్రం రాజయ్య పరారీలో వున్నాడు.

# మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి

## కార్మిక, రైతు సంఘాల పిలుపు,

**వికారాబాద్ జిల్లా నవంబర్ 23**
**తెలంగాణ తేజ న్యూస్ :**
నరేంద్ర మోడీ సర్కార్, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనల్లో భాగంగా వికారాబాద్ లో జరిగే నిరసన ప్రదర్శన లో పాల్గొని జయప్రదం చేయాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అధ్యక్షతన రైతు కార్మిక , సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్, ఏ ఐ కె ఎస్ జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు పీర్ మహమ్మద్ ,బి ఆర్ టి యు అధ్యక్షులు బి కృష్ణ , సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలనఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్బాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని, ఈ తొమ్మిది సంవత్సరాల్లో బిజెపి 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామి కవేత్తలకు



రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయక పోవడం దుర్మాం గ్గమని దుయ్యబట్టారు,దేశ సంపద లో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరాణాలు ప్రకటించి, కార్మిక , కర్షకులకు కన్నీళ్లు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని అన్నారు, ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో107, పర్యావరణంలో 176 స్థానంలో ఉండడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని, కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రలను ఓడించాలని, 2024 నవంబర్ 26 న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో రైతు-కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐకే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి బి మల్లేష్ , ఐఎఫ్టియు నాయకులు రాములు, సిఐటియు నాయకులు చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప , ఏఐటీయూసీ నాయకులు వెంకటయ్య, ఏఐకేస్ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం..

## పవన్ కళ్యాణ్ అడుగుపెట్టిన ప్రతీ చోట విజయమే

**అమరావతి,నవంబర్23:** మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయంతో కూటమి పార్టీ నేతలు సంతోషంలో మునిగిపోయారు. ఇప్పటికే వెలువడిన ఫలితాల్లో అద్భుత ఫలితాలతో అధికార పీఠాన్ని అందుకోవడం ఖరారైంది. ఈ తరుణంలోనే జనసైనికులు సైతం పండుగ చేసుకుంటున్నారు. ఎందుకంటే.. మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో.. పవన్ ఎంటర్ అయితే.. విన్నింగ్ మారిపోతుంది అంటూ పంచ్ డైలాగులు పేర్చుతూ.. సంబరపడిపోతున్నారు. తెలంగాణాతో సుదీర్ఘ సరిహద్దు పంచుకునే మహారాష్ట్రలో తెలుగు వారి ప్రభావం ఎక్కువగానే ఉంటాయి. బోర్డర్ నియోజకవర్గాల్లో తెలుగు ప్రజలు.. అక్కడి విజయాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఈ కారణంగానే.. పవన్ సాయాన్ని కోరారు.. కూటమి పార్టీలు. దాంతో.. రంగంలోకి దిగిన పవన్.. మహారాష్ట్రలో విస్తృతంగా ప్రచారం చేశారు. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించి.. ఓట్లు అభ్యర్థించారు.అక్కడ పవన్ ప్రసంగాలకు సైతం మంచి స్పందన వచ్చింది. అప్పటి ఎఫెక్ట్.. ఇప్పటి ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్నిచోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో.. అంతా పవన్ మ్యానియా అంటూ సంబరపడిపో తున్నారు.. డిప్యూటి సీఎం అభిమానులు.కూటమి తరపున పుణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్‌లలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ స్థానాల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులైన.. కాంబ్లె సునీల్ ధ్యాన్ దేవ్(పుణే), ముంగంటివార్ సుధీర్ సచ్చిదానంద్ (బల్లార్ పూర్), దేశ్‌ముఖ్ సుభాష్ సురేశ్‌చంద్ర (షోలాపూర్), అంతపుర్కర్ జితేష్ రాయ్ సాహెబ్(డెత్లూర్), రమేష్ కాశీరామ్ కరద్ (లాతూర్) లు విజయం సాధించారు. దీంతో పవన్ కల్యాణ్ ప్రచారం వల్ల మేలు జరిగిందని బీజేపీ కూటమి అభ్యర్థులు మాట్లాడుకుంటున్నారు. రాజకీయాలు అందరూ చేస్తారు.. కానీ సరైన వ్యూహాలు కొందరే అనుసరిస్తారు. అలాంటి వ్యూహాన్నే తన వెంట తీసుకెళ్లిన పవన్ కళ్యాణ్.. మహారాష్ట్రలో ఆకట్టుకునే ప్రసంగాలు చేశారు. మహారాష్ట్ర ఆరాధ్య దైవమైన శివాజీ మహారాజ్ ను గుర్తు చేస్తూ.. ఆయన చేసిన ప్రసంగాలు అక్కడి ప్రజల్ని ఆకట్టుకున్నాయి. సందర్భాన్ని బట్టి మరాఠాలోనూ ప్రసంగించిన పవన్.. తన అభిమానుల్ని కూటమి పార్టీ అభ్యర్థుల వైపు మళ్లించడంలో సక్సెస్ సాధించారు. మహారాష్ట్ర నేల మీద నుంచి హిందూ ధర్మ రక్షణ గురించి మాట్లాడిన పవన్ కళ్యాణ్.. అక్కడి యువతలో ఆలోచనను రేకెత్తించారు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టేందుకు వచ్చిన అసదుద్దీన్ ఓవైసీ వంటి వాళ్లకు వార్నింగ్ ఇచ్చి.తనదైన శైలి రాజకీయాలు చేశారు.

# అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు**

**నలుగురు మృతి, 8 మందికి గాయాలు**

**అనంతపురం,నవంబర్23:**అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసిపల్లె గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదస్థలిలోనే ఇద్దరు మృతి చెందగా, మార్గమధ్యలో మరో ఇద్దరు మృతి చెందారు. కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వెళ్లారు. పని ముగించుకుని తిరిగి వారి స్వగ్రామానికి ఆటోలో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాంజమనమ్మ, బాల గద్దయ్య, డి.నాగమ్మ, నాగమ్మ ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన కూలీలను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిని ఎస్పీ, డీఎస్పీ పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు...ఈ ప్రమాదంపై కేసు నమోదు చేశారు. కాగా అనంతపురం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఐదు నెలల చిన్నారితో సహా తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్నారు. అప్పుల భారమే ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైందని భావిస్తున్నారు. దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించారు. ఈ విషాద ఘటన అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలోని పాత పోలీసు స్టేషన్ మెయిన్ సంత బజార్ వద్ద ఉన్న పెద్దమ్మ స్వామి గుడి వద్ద గురువారం వెలుగు చూసింది. అక్కడ కృష్ణకిషోర్ (45), శిరీష (35) నివాసిస్తున్నారు. వీరికి ఐదు నెలల కుమార్తె ఉన్నారు. నార్పల గూగూడు రోడ్డులో కృష్ణ కిశోర్ మెడికల్ స్టోర్‌ను నిర్వహిస్తున్నారు. షాప్ నిర్వహణ కోసం అప్పులు చేసినట్లు తెలిసింది. షాపు నుంచి వచ్చే ఆదాయం అంతంతమాత్రమే. దీంతో ఆదాయం లేకపోవడంతో అప్పులు తీరే దారి లేకపోయింది. దీంతో భార్యాభర్తలు మదనపడుతూ ఉన్నారు. ఆత్మహత్య శరణ్యమని భావించి నాలుగు రోజుల క్రితం భార్యాభర్తలిద్దరూ తమ ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గత నాలుగు రోజుల నుంచి కృష్ణ కిశోర్ ఇంటి తలుపులు మూసి ఉండడం, మృతదేహాల కుళ్లిపోయి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూస్తే భార్యాభర్తలిద్దరూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించారు. ఐదు నెలల కుమార్తె ఊయ్యాలలో విగత జీవిగా పడి ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే వీరు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. వేలాడుతున్న మృతదేహాలను పోలీసులు దింపారు. పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్ తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# పెన్షన్ దారుడు మరణిస్తే భార్యకు నెల రోజుల్లోనే పెన్షన్

**పింఛన్ దారులకు తీపికబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం**

**అమరావతి,నవంబర్23:** పెన్షన్‌దారుడు మరణిస్తే భార్యకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెన్షన్‌దారుడు నవంబర్ 1 తరువాత మరణిస్తే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పింఛనుదారుడి భార్య నవంబర్ 15 లోపు గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు అందచేస్తే, ఆమోదం పొందిన తరువాత డిసెంబర్ 1 నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఒకవేళ నవంబర్ 15 తరువాత అందజేస్తే, 2025 జనవరి 1న నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జి. వీరపాండియన్ ఉత్తర్వులు విడుదల చేశారు.జీవిత భాగస్వామి పెన్షన్ మంజూరు కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్‌వోపీ) ఇచ్చారు. కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటికే ఉన్న పెన్షనర్ మరణిస్తే, జీవిత భాగస్వామి పెన్షన్ (వితంతువు) మంజూరు చేస్తారు.

1. పెన్షనర్ మరణం నవంబర్ 1, లేదా తరువాత సంభవించింది, జీవిత భాగస్వామి పెన్షన్ డిసెంబర్ 1 నుండి ప్రాసెస్ చేయబడుతుంది.
2. ప్రతి నెలా పెన్షన్‌ల పంపిణీ పూర్తయిన తర్వాత, చెల్లించని పెన్షనర్‌ల రిమార్క్స్ క్యాప్చర్ ప్రొవిజన్ మొబైల్ యాప్‌లో డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ ద్వారా క్యాప్చర్ చేయడానికి ప్రారంభించబడుతుంది.
3. పెన్షనర్ కోసం డెత్ రిమార్క్ క్యాప్చర్ చేసేటప్పుడు, జీవిత భాగస్వామి వివరాలు, జీవిత భాగస్వామి ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వంటివి తీసుకుంటారు.
4. పెన్షన్ డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ ద్వారా మరణించిన పింఛనుదారు వివరాలు నిర్ధారణ కోసం పంచాయితీ సెక్రటరీ/ వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీకి పంపుతారు.
5. వెల్ఫేర్ %డ% ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ %డ% డెవలప్‌మెంట్ సెక్రటరీ మరణ ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేయాలి. జీవిత భాగస్వామి సాధారణ అర్హత ప్రమాణాలతో ధృవీకరించాలి.
6. పెన్షన్ స్వీకరించిన తర్వాత మరణించిన సందర్భంలో పెన్షన్స్ పోర్టల్‌లోని వెల్ఫేర్ %డ% ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ %డ% డెవలప్‌మెంట్ సెక్రటరీ లాగిన్‌లో పెన్షనర్ డెత్ సర్టిఫికేట్, జీవిత భాగస్వామి ఆధార్ నంబర్ వంటి అప్‌లోడ్ చేయాలి. అప్పుడు అవసరమైన పత్రాలతో పాటు జీవిత భాగస్వామి పెన్షన్‌ను కూడా ప్రాసెస్ చేస్తారు.
7. అర్హత గల దరఖాస్తులు పెన్షన్ మంజూరు కోసం ఎంపీడీవో/ మున్సిపల్ కమిషనర్‌లకు పంపుతారు.

printed, published and own by: M.RAMESH, printed at : SATYANARAYANA PRINTERS THILAK ROAD KARIMNAGAR, PIN CODE 505001, TELANGANA STATE
place of publication H.NO: 6-6-288, SHARMANAGAR, KARIMNAGAR, EDITOR : M. RAMESH Cell No : 9000688122 RNI No : AP TEL/ 2008/25563.
Hyderabad Office : 10-2-617 Central Bank colony LB Nagar, Hyderabad- 500 075